ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
5
ములుగు
గురువారం 15 ఆగస్టు 2024

రామప్ప దేవాలయం..

త్రివర్ణ శోభితం



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయం త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించేలా కాంతులను వెదజల్లుతోంది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులు విద్యుద్దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో పలువురు ఆలయం వద్ద జాతీయ పతాకంతో సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆలయమే నిలువెత్తు జెండా రంగులో ధగధగలాడుతుండటంతో అబ్బురపడుతున్నారు.

- ములుగు

సర్వం సిద్ధం

- నేడు పంద్రాగస్టు సంబురాలు
- ముస్తాబైన 'భూపాలపల్లి'
- అంబేద్కర్ స్టేడియంలో ప్రధాన వేడుక
- జెండా ఆవిష్కరణ చేయనున్న అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రధాన వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 14: స్వాతంత్ర్య వేడుకలకు భూపాలపల్లి జిల్లా ముస్తాబైంది. ఊరూవాడా గురువారం పంద్రాగస్టు సంబురాలు జరగనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ జరగనుంది. అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రధాన వేడుక జరగనుంది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరు కానున్నారు. ఈ వేడుకులకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించనున్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులలకు ప్రశంసాపత్రాలు అందించనున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ఆయా శాఖల శకటాలను ఈ సందర్భంగా ప్రదర్శించనున్నారు. దీంతోపాటు సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, ఆర్డీవో కార్యాలయాలు, అన్ని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు జరగనున్నాయి.

కార్యక్రమం ఇలా...

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జిల్లా అభివృద్ధిపై అధికారులు రూపొందించిన బుక్‌లెట్‌లోని అంశాలను ప్రసంగించనున్నారు. ఉదయం 9.27 గంటలకు అంబేద్కర్ స్టేడియానికి వీరయ్య చేరుకుంటారు. 9.35 నిమిషాలకు అంబేద్కర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేస్తారు. 9.35- 9.50 మధ్య పోలీసుల గౌరవవందన స్వీకరిస్తారు. 9.50- 10.05 మధ్య జిల్లా అభివృద్ధిపై ప్రసంగించానున్నారు. 10.05- 10.25 మధ్య పోలీసుల ముగింపు మార్చ్ పరేడ్ జరగనుంది. 10.25-10.45 మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 10.45-10.55 మధ్య స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు 10.55-11.30 అవార్డుల ప్రదానం చేస్తారు. 11.50 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగుస్తాయి.



విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న భూపాలపల్లి సమీకృత కలెక్టరేట్

తంగేడు స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలు

- ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం
- ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతున్న తంగేడు మైదానం

ములుగు, ఆగస్టు 14: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ములుగు సర్వం సిద్ధమైంది. జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. వేడుకల్లో సుమారు 1000మంది పాల్గొనేవిధంగా ఏర్పాట్లు చేశారు. వేదికతోపాటు మైదానాన్ని త్రివర్ణ పతాకాన్ని ప్రతిబింబించే విధంగా క్లాత్‌తో అలంకరించారు. భారీ టెంట్లు వేశారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రభుత్వం తరఫున ప్రత్యేక అతిథిగా పాల్గొంటున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్ వేర్వేరుగా పరిశీలించారు. ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఉదయం 9గంటలకు మంత్రి సీతక్క చేతులమీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం గౌరవ వందనం స్వీకరిస్తారు. జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగిస్తారు. 9.30గంటలకు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తారు. ఆతర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 10.10 గంటలకు ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అందజేస్తారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయనుండగా వాటిని మంత్రి సీతక్క పరిశీలిస్తారు.

78వ స్వాత్రంత్య దినోత్సవ శుభాకాంక్షలు...

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



వ్యవసాయ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, ఆగస్టు 14: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కాకర్లపల్లి నుంచి పొనగల్లు వరకు బీటీ రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సందర్శించి పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రుణ మాఫీ వంటి పథకాన్ని అమలు చేసి రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తోందన్నారు. సహకార సంఘానికి తాను ప్రభుత్వం తరఫున సహాయసహకారం అందచేస్తానని అన్నారు. రైతుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. మైలారం వద్ద ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్కులో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటుకు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పురుగు మందులు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్‌రావు, వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎస్. సంపత్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సన్న, కోటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఏనుగు రవీందర్‌రెడ్డి, మోడెం ఉమేష్‌గౌడ్, మేకల భిక్షపతి, కొలెపాక సాంబయ్య, పున్నం రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కృష్ణకాలనీ (భూపాలపల్లి): భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామం బీటీరోడ్డు పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. నేరేడుపల్లి నుంచి చిట్యాల మండలం నైన్‌పాక వరకు రూ. 3.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఈ పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్ణీత సమయంలోగా, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. అయన వెంట కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంనేని రవీందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్

నిర్వాహకుడి అరెస్టు

వరంగల్ క్రైం, ఆగస్టు 14: ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడు మాడిశెట్టి ప్రసాద్‌ను టాస్క్‌ఫోర్స్, కేయూ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో పట్టుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్‌లో నివాసం ఉంటున్న ప్రసాద్ మహారాష్ట్రకు చెందిన సునిల్‌తో కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని అతడి బ్యాంక్‌లో ఉన్న రూ.32లక్షల డిపాజిట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, బెట్టింగ్ పెట్టడం వలన ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని అమాయకులను మోసం చేస్తూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండేవాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, కేయూ పోలీసులు దాడులు చేసి నిర్వాహకుడిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్‌కుమార్ ధ్రువీకరించారు.

సబ్‌స్టేషన్‌లలో మానవరహిత సేవలు ప్రారంభం : సీఎండీ

హనుమకొండ టౌన్, ఆగస్టు 14: ఎన్పీడీసీఎల్ పరిధిలోని నక్కలగుట్ట, ఏజే మిల్స్ సబ్‌స్టేషన్‌లల్లో సాంకేతికతను ఉపయోగించుకొని మానవరహిత సేవలను ప్రారంభించినట్లు ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌కు సంబంధించిన ప్రతీ సమాచారం కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న స్కాడా సెంటర్‌కు వస్తుందని, సెంటర్‌లో ఉన్న టెక్నికల్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. ట్రిప్పింగ్ జరిగిన వెంటనే అలారం మోగుతుందని, వెంటనే టీమ్ సభ్యులు అప్రమత్తమై పవర్ ఆన్ అవుతుందన్నారు. రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. లోపాలు ఉన్నప్పటికీ సరిదిద్దుకునే సౌకర్యం ఈ టెక్నాలజీలో ఉందన్నారు. బ్రేక్‌డౌన్ అయిన వెంటనే స్కాడా సెంటర్ నుంచి సంబంధిత ఏఈకు సమాచారం వెళ్తుందని, తద్వారా ఏఈ సిబ్బందితో వెళ్లి వెంటనే పునరుద్ధరణ పనులు చేయడం ద్వారా సమయం ఆదాతోపాటు వినియోగదారులకు యుద్ధప్రతిపాదికన సేవలను అందించడానికి వీలవుతుందన్నారు. సెప్టెంబర్ 30 వరకు హనుమకొండ, వరంగల్‌లో కలిపి 20 సబ్‌స్టేషన్‌లను మానవరహిత సబ్‌స్టేషన్‌లుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మారుతున్నకాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని అంతరాయాలను కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చి మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని సీఎండీ పేర్కొన్నారు.

తళుకులీననున్న 'కళా'వైభవం

● పూర్తికావొస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణపనులు ● సెప్టెంబరు 9న కాళోజీ జయంతి రోజున సీఎంచే ప్రారంభం?


ఆడిటోరియం లోపల పనులు జరుగుతున్న దృశ్యం


కళాక్షేత్రానికి రంగులు వేస్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన కాళోజీ కళాక్షేత్రం పదేళ్లు గడిచినా అసంపూర్తి పనులకే కళాక్షేత్రం పరిమితమైంది. ఇటీవల వరంగల్ పర్యటన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కళాక్షేత్రం పనులపై దృష్టిసారించారు. కాళోజీ జయంతిలోగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలతో అధికారులు కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై వేగం పెంచారు. సెప్టెంబరు 9న సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

పదేళ్లుగా మొండి గోడలకే పరిమితం

కాళోజీ స్మారకార్థం గత ప్రభుత్వం 2014 సెప్టెంబరు 9వ తేదీన హనుమకొండలోని హయగ్రీవచారి గ్రౌండ్‌లో కాళోజీ కళాక్షేత్రానికి అట్టహాసంగా శంకుస్థాపన చేసింది. కుర్చీ వేసుకుని కూర్చుని ఏడాదిలోగా పనులను పూర్తి చేస్తానని అప్పట్లో కేసీఆర్ ప్రకటించారు. ప్రముఖ ఆర్కిటెక్ట్ హఫీజ్‌తో కళాక్షేత్రం ప్లాన్ తయారు చేశారు. తొలుత రూ.50కోట్ల అంచనాతో కాళోజీ కళాక్షేత్రానికి నిధులు మంజూరుచేశారు. నాలుగు అంతస్థులుగా (జీ ప్లస్ 4) భవనాలు నిర్మాణం చేయాలని నిర్ణయించారు. వీటిని మూడు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తొలి దశలో సూపర్‌స్ట్రక్చర్ నిర్మాణం, రెండోదశలో ఇంటీరియల్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులను, మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్ వే, పార్కింగ్ తదితర పనులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్, గ్రీన్‌రూమ్, లాబీ, అలాగే మొదటి అంతస్థులో ఆర్టియం, ప్రీ ఫంక్షన్ ఏరియా, ఆఫీసు గదులు, ఫుడ్‌కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేస్తూ డీపీఆర్ తయారు చేశారు. అలాగే రెండో అంతస్తులో గ్రంథాలయం, ఆఫీసు, స్టోర్స్ లాబీ, వాష్‌రూమ్‌లు, మూడు, నాలుగో అంతస్తుల్లో ప్రీ ఫంక్షన్ లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్‌వాక్ లాబీ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేశారు. అయితే రెండేళ్లగా నిధుల విషయంలో ప్రభుత్వం నాన్చుతూ వచ్చింది. కరోనాతో కాళోజీ కళాక్షేత్రం పనులు నిలిచిపోయాయి. ఆ తరువాత నిర్మాణ వ్యయం రూ.50కోట్ల నుంచి రూ.85.10కోట్లకు పెరిగింది. అయితే గత ప్రభుత్వం రూ.40.10కోట్ల నిధులు మాత్రమే విడుదల చేయటంతో కళాక్షేత్రం పనులు నత్తనడకన సాగాయి.

సీఎం ఆదేశాలతో..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో కేవలం 60శాతం పనులు కూడా పూర్తి కాలేదు. బిల్లులు కూడా బకాయిలు ఉండటంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రాలేదు. పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని కొత్త ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి కాళోజీ కళాక్షేత్రంపై దృష్టి పెట్టారు. జూన్ 29వ తేదీన వరంగల్‌లో పర్యటించిన సీఎం కళాక్షేత్రంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిధుల కొరతపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కళాక్షేత్రం పూర్తి చేయడానికి మరో రూ.45కోట్ల నిధులు అవసరమని వారు సీఎంకు వివరించారు. పూర్తి వివరాలతో డీపీఆర్ తయారు చేసి పంపించాలని సీఎం అధికారులను ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రానికి కావాల్సిన నిధులపై కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (కూడా) అధికారుల నుంచి ప్రతిపాదనలు రావటంతో మంగళవారం రాత్రి కాళోజీ కళాక్షేత్రానికి రూ.45కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే రూ.40.10కోట్లు ఖర్చు చేయగా, తాజాగా ప్రభుత్వం రూ.45కోట్లు మంజూరు చేయటంతో మొత్తం రూ.85.10కోట్లతో కాళోజీ కళాక్షేత్రం వరంగల్ నగరంలో ఏర్పడనుంది. నిధులు కూడా రావటంతో కాళోజీ కళాక్షేత్రం పనులు వేగంగా జరుగుతున్నాయి.

జయంతి లోగా..

ఈ నెల 20వ తేదీలోగా పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేకంగా కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఈ నెల 20వ తేదీ వరకు పనులు పూర్తిచేసి, ఈ నెలఖారులోగా కళాక్షేత్రంలో కవులు, కళాకారులతో ట్రయల్ నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరు 9వ తేదీన కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తానికి ధిక్కార స్వరం కాళోజీ పేరుమీద నిర్మిస్తున్న కళాక్షేత్రంతో ఓరుగల్లుకు కళావైభవం రానుందని కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

సీఎం చేతుల మీదుగా కళాక్షేత్రం ప్రారంభం

ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కుడా చైర్మన్, వరంగల్



కాళోజీ నారాయణరావు స్మారకార్థం నిర్మిస్తున్న కళాక్షేత్రం ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తాం. గత ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయటంలో విఫలమైంది. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చిన సీఎం దృష్టికి కళాక్షేత్రం పరిస్థితిని తీసుకెళ్లగా, వెంటనే రూ.45కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈనెలఖారులోగా కళాక్షేత్రం పూర్తి చేసి, సెప్టెంబరు 9న ప్రారంభిస్తాం.

కళా కార్యక్రమాలకే..



హైదరాబాద్ రవీంద్రభారతి తరహాలోనే రూపుదిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం కళా, సాహిత్య, ఆర్ట్ గ్యాలరీలకు ఉపయోగం కానుంది. కవి సమ్మేళనం, కళలు, సాహితీ చర్చలు లాంటి వాటికి వేదిక కానుంది. అయితే ప్రయివేటు కార్యక్రమాలకు కళాక్షేత్రానికి అద్దె ఇస్తున్నారనే వార్తలను కళా, సాహితీవేత్తలు వ్యతిరేకిస్తున్నారు. వివాహ, శుభకార్యాలయాల కు కళాక్షేత్రాన్ని అద్దెకు ఇస్తే దాని ప్రాశస్త్యం, ఉద్దేశం పక్క దారి పడుతుందని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కళా, సాహితీ కార్యక్రమాలకు తప్ప వేరే ప్రయివేటు కార్యక్రమాలకు ఇవ్వకూడదని చెబుతున్నారు.


కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ప్రావీణ్య

గడువులోపు పనులు పూర్తి చేయాలి

హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య

బాలసముద్రం, ఆగస్టు 14: హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అవసరమైన మేరకు కూలీల సంఖ్యను పెంచి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇంటర్ ఆర్జేడీ రాధాబాయికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఐఈవో గోపాల్ తదితరులు


విధుల్లో చేరిన ఇంటర్ ఆర్జేడీ జయప్రదబాయి

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 14: ఇంటర్మీడియెట్ వరంగల్ ఆర్జేడీగా జయప్రదబాయి బుధవారం విధుల్లో చేరారు. గతంలో హైదరాబాద్‌కు తరలించిన ఆర్జేడీ కార్యాలయాన్ని వరంగల్‌లో తిరిగి ప్రారంభించాలని ఇంటర్ విద్యాశాఖ కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరిన ఆర్జేడీ జయప్రదబాయి.. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్జేడీ కార్యాలయ ఏర్పాటును పరిశీలించారు. తరలింపునకు ముందు ఆర్జేడీ కార్యాలయంలో పనిచేసిన సిబ్బంది వెంటనే రిపోర్టు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డీఐఈవో ఎ.గోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, అధ్యాపకులు ఆర్జేడీ జయప్రదబాయికి శుభాకాంక్షలు తెలిపారు.

వినియోగదారుల జాతీయ సదస్సుకు సాంబరాజు చక్రపాణి

హనుమకొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లోని అంబాజీలో జరిగే వినియోగదారుల జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ చీఫ్ సెక్రెటరీ నిధి ఖరే, వివిధ కేంద్ర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొంటున్నారు. వినియోగదారుల మండలి జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ అనంత్ శర్మ, అధ్యక్షుడు అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి రూట్ మ్యాప్‌ను విడుదల చేస్తారని చక్రపాణి తెలిపారు.







కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై విచారణ

● పదవి, అసోసియేట్ ప్రొఫెసర్ హోదాపై ఫిర్యాదులు
● ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు విచారణ బాధ్యతలు

కేయూ క్యాంపస్, ఆగస్టు 14: కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి నియామకం, అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతిపై రగడ రేగుతోంది. ఈ మేరకు జూలై 29, 30 తేదీల్లో హనుమకొండకు చెందిన కేఎస్ రెడ్డితో పాటు వరంగల్ దేశాయిపేట రోడ్డు ప్రాంతానికి చెందిన బి.ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి చేసిన వేర్వేరు ఫిర్యాదులు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. కేయూ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న మల్లారెడ్డి నియామకం, అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతిపై విచారణకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీచేశారు. ఈ పరిణామాలు వర్సిటీలో బుధవారం వెలుగులోకి రావడంతో కలకలంగా మారింది.

అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి

ప్రొఫెసర్ మల్లారెడ్డి వర్సిటీలోని గణిత విభాగంలో నేరుగా 2007లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. అయితే నిబంధనల మేరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా అర్హతలు లేవని ఫిర్యాదుదారులు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. తగిన అర్హతలు లేకున్నా.. అప్పటి వర్సిటీ ఉన్నతాధికారులు నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదురాలు పేర్కొన్నారు. మల్లారెడ్డి నియామకం చట్టవిరుద్ధమని, వర్సిటీ నుంచి ఆయనను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా నియమితులైన మల్లారెడ్డి వర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. యూజీసీ నిబంధనల మేరకు నేరుగా అసోసియేట్ ప్రొఫెసర్ అయ్యేందుకు ఐదేళ్ల బోధన అనుభవంతో ఇతర అర్హతలు మల్లారెడ్డికి లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రొఫెసర్ మల్లారెడ్డికి 2002- 2006 వరకు 4 ఏళ్ల 1 నెల మాత్రమే అనుభవం ఉందని, అందులోనూ ఇండస్ట్రీ అనుభవం టీచింగ్ కిందకు రాదని ఫిర్యాదులో వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా నియమితులైన మల్లారెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విచారణకు ఆదేశాలు

హనుమకొండకు చెందిన కేఎస్‌రెడ్డి, వరంగల్‌కు చెందిన బి. ప్రవీణ్ కుమార్‌ల ఫిర్యాదు మేరకు రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి నివేదిక అందచేయాలని కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్, ఐఏఎస్ అధికారి వాకాటి కరుణను ఆదేశించారు. అయితే తనపై వచ్చిన ఫిర్యాదు విషయాన్ని రిజిస్ట్రార్ మల్లారెడ్డి ప్రస్తావిస్తూ... తనకు అమెరికన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో రెండేళ్ల ఇండస్ట్రియల్ అనుభవంతోపాటు మరో ఒకటిన్నరేళ్లపాటు హైదరాబాద్ ఉస్మానియా వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బోధన అనుభవం ఉందని తెలిపారు. ఇండస్ట్రియల్ అనుభవంతో పాటుపాటు బోధనానుభవం ఆధారంగా తనకు పదోన్నతి లభించిందని వివరించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే..

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు14: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమంగా విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డులు ప్రదానం చేయనున్నారు. ప్రశంసా పత్రాలతో సత్కరించ నున్నారు. అవార్డులు అందుకోనున్న వారిలో..

జిల్లా అధికారులు : కె.వెంకటేశ్వర్లు (అదనపు కలెక్టర్), ఎం.మంగిలాల్ (ఆర్డీవో), నర్సింగరావు (పౌరసరఫరాల అధికారి), శైలజ (కోఆపరేటివ్ అధికారి), మధుసూదన్(డీఎంహెచ్‌వో), శ్రీనివాస్ (డీపీఆర్వో), శ్రీనివాసరావు (గ్రౌండ్‌వాటర్, ఏడీ), నరేష్(డీఆర్డీవో).

కలెక్టరేట్ : ఖాజా మొహియిద్దీన్(ఏవో), సుమలతరెడ్డి(సి. అసిస్టెంట్), అఫ్రోజ్ (సీ.అసిస్టెంట్), రవళి (జూ.అసిస్టెంట్), శ్రీకాంత్(ఈడీఎం), జీవన్(హెచ్‌హెచ్‌పీ), రాజాలింగ్ (2బీహెచ్‌కే), కిరణ్(వీసీ ఇంజనీర్), రఘుపతి(అటెండర్).

రెవెన్యూ (తహసీల్దార్ కార్యాలయాలు) : శ్రీనివాసులు (తహసిల్దార్, భూపాలపల్లి), ఇమామ్ బాషా (డిటీ, ఎలక్షన్), ఆశా కుమారి (సీ. అసిస్టెంట్), నరేష్(ఆపరేటర్), ప్రదీప్ (ఆర్ఐ, భూపాలపల్లి), దేవేందర్ (ఆర్ఐ, గణపురం), నిరంజన్‌రెడ్డి (సర్వేయర్, మొగుళ్లపల్లి), నర్సయ్య (అటెండర్, మొగుళ్లపల్లి), స్పందన (సీఅసిస్టెంట్, రేగొండ), రామ్మోహన్ (డిటీ, కాటారం), నఫీస్ (టైపిస్ట్, చిట్యాల), సౌభాగ్యవతి (సీ. అసిస్టెంట్, మహదేవపూర్), షఫీ అహ్మద్ (స్పెషల్ డిటీ, ఇరిగేషన్).

సివిల్ సప్లయ్ : ఫైడి (ఆపరేటర్, డీఎం ఆఫీస్).

సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్: ప్రభాకర్ (సర్వేయర్, జిల్లా కేంద్రం).

పోలీసు శాఖ : నారాయణ (వర్టికల్స్, భూపాలపల్లి), మల్లేష్ (సీఐ, చిట్యాల), సతీష్ (సీఐ, ఐటీ కమ్యూనికేషన్స్), శ్రీకాంత్ (సీఐ, రిజర్వ్), శ్రావణ్‌కుమార్ (ఎస్సై చిట్యాల), సుధాకర్ (ఎస్సై భూపాలపల్లి), జి.సుధాకర్ (ఎస్సై, ఎలక్షన్ సెల్), అభినయ్ (ఎస్సై, కాటారం), జి.థామస్‌రెడ్డి (ఎస్సై, పలిమెల), శ్రీనివాస్ (ఎస్సై, డీఎస్‌బీ), రమేష్ (ఎస్సై, సీసీఎస్), సంధ్యారాణి (ఉమెన్ ఎస్సై భూపాలపల్లి), శివకుమార్ (ఆర్ఎస్సై, స్పెషల్ పార్టీ), శ్వేత (కానిస్టేబుల్, గణపురం), హరికుమార్ (కానిస్టేబుల్, కాటారం), వెంకటేశ్ (కానిస్టేబుల్, డీఎస్‌బీ), రమేష్ (కానిస్టేబుల్, డీసీఆర్‌బీ), బి. రమేష్ (కానిస్టేబుల్, పీసీఆర్), శ్రీకాంత్ (కానిస్టేబుల్, ఫింగర్ ప్రిట్ అండ్ క్లూస్ టీం), మానస (కోఆర్డినేటర్, భరోసా సెంటర్), హరికృష్ణ (ఏఆర్ కానిస్టేబుల్), రాజశేఖర్ (కానిస్టేబుల్, డీఏఆర్), మహేందర్ (కానిస్టేబుల్, డీఏఆర్), రామారావు (ఎస్పీ పీఆర్వో), వెంకటేశ్ (కానిస్టేబుల్ స్పెషల్ పార్టీ), రవికుమార్ (ఏఆర్ఎస్ఐ, డీ ఏఆర్), శివరాంరెడ్డి (సీ.అసిస్టెంట్, డీపీవో), తిరుపతి (హోంగార్డ్, కాటారం), రవీందర్ (జోనల్ ఎస్సై .

ఎక్సైజ్ శాఖ : రబ్బాని (ఎస్సై), వెంకటరాజు(కానిస్టేబుల్)

అటవీ శాఖ : నాగరాజు (రేంజ్ ఆఫీసర్), సత్యనారాయణ (రేంజ్ ఆఫీసర్, ఆజంనగర్), ఝాన్సీరాణి (డిప్యూటీ రేంజర్), సంతోష్ కుమార్ (సెక్షన్ ఆఫీసర్).

టెజరీ: అజ్హర్‌షరీఫ్ (ఎస్‌టీవో), సతీష్ (ఎస్‌టీవో)

ఆడిట్ : సుకుమార్ (సీనియర్ ఆడిటర్)

పే అండ్ అకౌంట్
శ్రీనివాస్ (సూపరింటెండెంట్), ప్రకాశ్ (సీ.అసిస్టెంట్).

పంచాయతీరాజ్
హసేన్ (ఎంపీడీవో, భూపాలపల్లి), శ్రీనివాస్ (ఎంపీడీవో, పలిమెల), మహబూబ్ హసేన్ (సూపరింటెండెంట్, చిట్యాల), శ్రీనివాసాచారి (సీ. అసిస్టెంట్, భూపాలపల్లి), శ్రీనివాస్(జూ. అసిస్టెంట్, జిల్లా పరిషత్).

పీఆర్ ఇంజనీరింగ్: దిలీప్ కుమార్ (ఈఈ), నరేష్ (ఏఈఈ, గణపురం), మసూద్ అలీ (ఏఈ).

జిల్లా పంచాయతీ కార్యాలయం: రామకృష్ణ (చిట్యాల, ఎంపీవో)

పంచాయతీ కార్యదర్శులు: శ్రీధర్ (పలిమెల), ఓంకార్ (గూడడ్‌పల్లి, భూపాలపల్లి), రాజేష్ (తిరుమల పూర్, చిట్యాల), సాయిచరణ్ (రుద్రారం, మల్హార్‌రావు), నాగరాజు (చింతకాని, కాటారం), క్రిష్ణవేణి (మదారం, మహాముత్తారం), గాయత్రి (ఏలికేశ్వరం, మహాదేవ్‌పూర్).

ప్లానింగ్ డిపార్ట్‌మెంట్: అలివేలు (డీఎస్‌వో), సుజాత (సీ.అసిస్టెంట్), శివకృష్ణ (మండల ప్లానింగ్ అధికారి, మల్హర్).

బీసీ వెల్ఫేర్: రవీందర్ (వాచ్‌మన్, జిల్లా కార్యాలయం), రాజు (హాస్టల్ వేల్ఫేర్ అధికారి, మహాముత్తారం).

ఎస్సీ వెల్ఫేర్: రాజ్‌కుమార్, సూపరింటెండెంట్, జిల్లా కార్యాలయం), అజయ్ కుమార్ (హెచ్‌డబ్ల్యూవో, ప్రభుత్వ ఎస్సీ హాస్టల్, భూపాలపల్లి).

మునిసిపాలిటీ: విక్రం (బిల్ కలెక్టర్), జంపయ్య (వాటర్ సూపర్‌వైజర్).

డీఆర్డీవో: వెంకటేశ్ (ఎస్‌బీఏ, కోఆర్డినేటర్), పాషా (ఏపీవో, రేగొండ), శ్రీనివాస్ (జేఈ, మహాదేవపూర్), నాగరాజు (సీవో, మల్హర్), సారంగం (ఎఫ్ఐ, గణపురం).

అగ్రికల్చర్: శ్రీకాంత్ (ఏఈవో, మొగుళ్లపల్లి), ప్రశాంత్ (ఏఈవో, రేగొండ), దుర్గప్రసాద్ (ఏఈవో, మల్హర్).

ఆర్‌అండ్‌బీ: రమేష్ (డీఈ, కాటారం), అవినాష్ (ఏఈ, కాటారం).

ఇరిగేషన్: విజయ్ కుమార్‌రెడ్డి (ఏఈ, భూపాలపల్లి).

ఇంటర్మీడియట్ విద్య: ఇమ్రాన్ (జూనియర్ అసిస్టెంట్).

రవాణా శాఖ: శ్రీనివాస్(ఏవో), రత్నసాయి(సీనియర్ అసిస్టెంట్).

టీజీఎస్‌పీడీఎల్: ఇబ్రహీం ఖాన్ (లైన్ ఇన్‌స్పెక్టర్, గణపురం), కొమురయ్య (ఏఏఈ, మహాముత్తారం).

పశుసంవర్ధక శాఖ: జె.తిరుపతి (వెటర్నటీ డాక్టర్, భూపాలపల్లి), హరి నాయక్ (జూనియర్ వెటర్నటీ డాక్టర్, అన్నారం).

వైద్య ఆరోగ్య శాఖ: సుజాత (ఏఎన్ఎం, కాటారం), మమత (ఆశాకార్యకర్త, మహాముత్తారం).

ఎండు గంజాయి పట్టివేత

ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు



నిందితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ములుగు, ఆగస్టు 14: ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని ములుగు పోలీసులు అరెస్టు చేశారు. భద్రాచలం నుంచి ములుగుకు గంజాయిని రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద నిఘాపెట్టి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా 8కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. దీని విలువ రూ.1,92,250 ఉంటుందని ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఏపీ అల్లూరి జిల్లా చింతూరు మండలం బురఖానకోటకు చెందిన ముర్రె రామకృష్ణ, ప్రకాశం జిల్లా చింతలపాడుకు చెందిన బూదాల మురళిని అరెస్టుచేసి వారిపై ఎన్‌డీపీఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు వెల్లడించారు.

బాలికను వేధించిన వ్యక్తి అరెస్టు

మహాముత్తారం, ఆగస్టు14: ప్రేమ పేరుతో బాలికను వేధించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ నాగార్జునరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలి కను పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఓదెల గ్రామానికి చెందిన నవుల్ల రజినీకాంత్(24) ప్రేమ పేరుతో కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు అందగా అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

మహాముత్తారం, ఆగస్టు14: గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులు మహాముత్తారం ఎస్సై మహేంద్రకుమార్ బుధవారం అరెస్టు చేశారు. మండలంలోని జీలపల్లి మాదారం రహదారిలో బ్రిడ్జి కింద గుట్టుగా గంజాయి తాగుతుండగా పట్టుకు న్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ఎస్సై వెల్లడించారు. జీలపల్లి గ్రామానికి చెందిన తైనేని రాంబాబు, కొర్లకుంట గ్రామానికి చెందిన లవుడ్యా తిరుపతి, వంకుడోతు వంశీ నుంచి 435 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. మారుముల గ్రామాల్లో యువకులు గంజాయికి అలవాటు పడుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని కోరారు. అనుమానం వస్తే తమకు వెంటనే తెలియజేయాలని కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో గంజాయి ఎవరైన అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై మహేందర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల, ఆగస్టు 14: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్నిబుధవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్‌రావు తెలిపారు. గ్రామాల్లో తక్కువ ధరకు సేకరించిన బియ్యాన్ని వాహనంలో తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో మండలంలోని చల్లగరిగ శివారులో టాస్క్‌ఫోర్స్ బృందంతో నిఘావేసి పట్టుకుని పోలీసులకు అప్పగించామన్నారు. బియ్యం తరలిస్తున్న కొడారి రవి, కొమ్ము రవిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్న బియ్యం 80 క్వింటాళ్లు ఉన్నాయని డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ల రాజు తెలిపారు.

సింగరేణిలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

కాకతీయఖని, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి అధికారులు బుధవారం ఉత్తమ ఉద్యోగులను ప్రకటించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1వ గనిలో ఫోర్‌మన్‌గా పనిచేస్తున్న నన్నెబోయిన సురేష్, అదేగనిలో ట్రామర్‌గా పనిచేస్తున్న హజమ్ రామ్‌దాస్‌ను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. అలాగే కేటీకే-5వ గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న రావుల సదానందం, అదే గనిలోనే సపోర్ట్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న గాండ్ల భీమేష్‌ను ఎంపిక చేశారు. కేటీకే-6వ గనిలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాస్, కోల్‌కట్టర్ బొడ్డు అశోక్‌ను ఉత్తమ ఉద్యోగులుగా ప్రకటించారు. కేటీకే-8వ గనిలో సీనియర్ ఫైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న దర్వాజ రాజయ్య, పంప్ ఆపరేటర్ పల్లెవేన స్వామిని ఎంపిక చేశారు. ఓపెన్‌కాస్టు ప్రాజెక్ట్-3 నుంచి ఫిట్టర్ ముప్పిదోజ రవికుమార్, పంప్ ఆపరేటర్ భూక్య కోటేశ్వర్‌ను ఉత్తములుగా గుర్తించారు. అలాగే ఓసీ-2 నుంచి ఈపీ ఆపరేటర్ మేరుగు రమేష్, అదే గనిలో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న ఎర్రంగుల వీరన్నను ఏరియా సింగరేణి అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా ప్రకటించారు. వీరిని ఆగస్టు 15న ఏరియా జనరల్ మేనేజర్ సన్మానించనున్నట్లు తెలిపారు.

బెస్ట్ సింగరేణియన్‌గా మల్లారెడ్డి

భూపాలపల్లి ఏరియా నుంచి బెస్ట్ సింగరేణియన్‌గా ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్-2లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బొబ్బాల మల్లారెడ్డిని ఎంపిక చేశారు. ఆయన్ను కొత్తగూడెంలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎండీ బలరామ్‌నాయక్ సన్మానించనున్నట్లు ఏరియా అధికారులు తెలిపారు.

వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన ఓఎస్డీ

తాడ్వాయి, ఆగస్టు 14: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడలను ములుగు ఓఎస్డీ గీతే మహేష్ బాబాసాహెబ్ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకన్న, పూజారి రమేష్, సాంబయ్య, నరేష్‌తోపాటు 14 జట్ల క్రీడాకారులు, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 14: ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన గెజిటెడ్ అధికారుల కమ్యూనిటీ భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ జిల్లా అభివృద్ధికి అధికారులు పనిచేయాలని, అందుకు కావాల్సిన నిధులు తెచ్చే బాధ్యత తనదేనని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉండాలని, ప్రజల మన్ననలు పొంది వారి గుండెల్లో కలకాలం ఉండేలా సేవలు అందించాలని అన్నారు. కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ టీజీవో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, నాయకులు సత్యనారాయణ, జగన్‌మోహన్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్లైఫోసెట్ గడ్డి మందు పట్టివేత

కాటారం, ఆగస్టు 14: మహారాష్ట్రలోని సిరోంచ నుంచి కాటారం సబ్ డివిజన్‌కు అక్రమంగా తెచ్చిన నిషేధిత 80లీటర్ల గ్లైఫోసెట్ గడ్డి మందును బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం శివారులోని 353(సీ) జాతీయ రహదారిపై బొప్పారం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన రణదీప్ అనే వ్యక్తి ఎలాంటి బిల్లులు లేని 80లీటర్ల డబ్బాల గ్లైఫోసెట్ గడ్డిమందుతో ఉన్నాడు. అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా మహారాష్ట్రలోని సిరోంచ నుంచి తెచ్చి పలు గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు. దీంతో ఈ గడ్డిమందు గురించి ఏవో రామకృష్ణకు పోలీసులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏవో ఎలాంటి అనుమతులు, బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మందును స్వాధీనం చేసుకుని రణదీప్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

బాధ్యతలు స్వీరించిన సింగరేణి పర్సనల్ మేనేజర్

కాకతీయఖని, ఆగస్టు 14: సింగరేణి భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్‌గా కప్పూరి మారుతి బుధవారం బాధ్యలను స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆర్జీ-3 ఏరియా నుంచి భూపాలపల్లి ఏరియాకు వచ్చారు. ఇక్కడ డీవైజీఎంగా విధులు నిర్వహిస్తున్న అజ్మీరా తుకారాం ఎస్‌టీపీపీ జైపూర్‌కు బదిలీ అయ్యారు.

నిబంధనల మేరకే డిప్యూటేషన్లు

సింగరేణి జీఎం హబీబ్‌హుస్సేన్

కాకతీయఖని, ఆగస్టు 14: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో కార్మికుల డిప్యూటేషన్లను నిబంధనల మేరకు కేటాయించామని జీఎం హబీబ్‌హుస్సేన్ స్పష్టం చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథ నంపై ఆయన స్పందిస్తూ బుధవారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. క్వార్టర్ల కేటాయింపులో సింగరేణి అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రేగొండ, ఆగస్టు 14: బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని తిరుమలగిరి ఆర్చి వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మంద శ్రీనివాస్ బైక్ పై భూపాలపల్లి వైపు వెళ్తుండగా వెనుక నుంచి కారు వచ్చింది. బైక్‌పై వెళ్తున్న శ్రీనివాస్ ఎలాంటి సూచన లేకుండా యూటర్న్ చేయడంతో కారు ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న టిప్పర్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఆగస్టు 14: ఆగి ఉన్న లారీని టిప్పర్ ఢీకొన్న సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి నుంచి చెల్పూరు వైపు వెళ్తున్న బొగ్గు టిప్పర్ మంజూర్‌నగర్ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనకాల నుంచి ఢీకొంది. దీంతో టిప్పర్ ముందు భాగం ధ్వంసమైంది. లారీ వెనక భాగం ధ్వంసమైంది.టిప్పర్ ఢీకొనడంతో బలంగా ముందుకు వెళ్లిన లారీ రోడ్డు పక్కన ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆగింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చర్చించుకున్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద వివరాలను నమోదు చేసుకున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి



రాము (ఫైల్)

గోవిందరావుపేట, ఆగస్టు 14: విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పస్రాలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండ రాము(28)కు తమిళనాడు రాష్ట్రానికి చెందిన మహిళతో ఐదేళ్లక్రితం వివాహం జరిగింది. వీరికి కుమార్తె ఉంది. రెండేళ్ల క్రితం రాముతో గొడవ పడ్డ భార్య కూతురును తీసుకొని పుట్టింటికి వెళ్లింది. నెలలు గడుస్తున్నా భార్య తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఆయన మద్యానికి బానిసయ్యాడు. బుధవారం తెల్లవారుజామున మద్యం మత్తులో ఇంట్లో ఉన్న కరెంటు వైర్లను తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ములుగు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించిన పోలీసులు పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. తల్లి నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

'ములుగు' ఉత్తమ ఉద్యోగులు వీరే..

ములుగు, ఆగస్టు 14: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తున్న జిల్లాలోని 190 మంది ఉద్యోగులను ఉత్తమ అధికారులుగా కలెక్టర్ టీఎస్.దివాకర ప్రకటించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీరికి రాష్ట్రమంత్రి సీతక్క చేతులమీదుగా ప్రశంసాపత్రాలు బహూకరించనున్నారు.

జిల్లా అధికారులు: వి. విజయ్‌చంద్ర- వ్యవసాయ అధికారి, అల్లెం అప్పయ్య - డీఎంహెచ్‌వో, డి.వీరభద్రం- ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, వి.అజయ్‌కుమార్- పంచాయతీరాజ్ ఈఈ, బి.జయరాజు- మైనింగ్ ఏడీ, బి. రాంపతి - సివిల్‌సప్లయ్ అధికారి, వై.పోచం - ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్.

రెవెన్యూ శాఖ: ఎ.రాజ్‌కుమార్- కలెక్టరేట్ ఏవో, ఎన్.విజయభాస్కర్- తహసీల్దార్ టి.రవీందర్- తహసీల్దార్, పి.ప్రసాద్- నాయబ్ తహసీల్దార్, కె.విజయ్‌కుమార్- నాయబ్ తహసీల్దార్, మల్లేశ్వర్‌రావు- నాయబ్ తహసీల్దార్, ఎం. అనిల్‌కుమార్- సీనియర్ అసిస్టెంట్, కె.సునీల్‌యాదవ్- సీనియర్ అసిస్టెంట్, ఎస్.సుధాకర్- సీనియర్ అసిస్టెంట్, ఎల్.నగేష్- గిర్దావర్ నరేష్ - జూనియర్ అసిస్టెంట్, కె. అరుణ - జూనియర్ అసిస్టెంట్, నాగరాజు- కలెక్టర్ సీసీ, కృష్ణకాంత్- అదనపు కలెక్టర్ సీసీ(లోకల్ బాడీస్), శ్రీనివాస్- అదనపు కలెక్టర్ సీసీ (రెవెన్యూ), రామకృష్ణ- హెచ్‌హెచ్‌పీ, జి.విశాల్ - రికార్డు అసిస్టెంట్ శివసాయికుమార్ - ఐటీ సపోర్టర్, రాజు- ఎలక్షన్‌సెల్ ఆపరేటర్, జి.సదానందం- దఫేదార్, రాజేష్ - ఓఎస్, ఎస్డీ.మషాక్ - ఆఫీస్ సబార్డినేట్, ఎస్.శివ- డ్రైవర్ ప్రకాష్ - డ్రైవర్,

పోలీస్ శాఖ: బి.కుమార్-సీఐ, ఎ.కమలాకర్- ఎస్సై, ఆర్.హరీశ్- ఎస్సై, ఇ.సంపత్‌రావు- ఆర్ఎస్సై, బి.శంకరయ్య- ఏఎస్సై, డి.వెంకటేశ్వర్లు- హెడ్‌కానిస్టేబుల్, ఎస్.రాజు- ఏఆర్‌హెచ్‌సీ , ఎ.కరుణాకర్ - జూనియర్ అసిస్టెంట్, కె.ధ్రువ - పీసీ, పి.వెంకన్న - పీసీ, జైకిషన్ - ఏఆర్ పీసీ, ఓ.రాజేష్ - ఏఆర్ పీసీ, ఇ. కావ్య - పీసీ, ఎం.సుమలత - పీసీ
జి.లత - పీసీ, డి. రవి - హోంగార్డు, బి.సాల్మోన్‌రాజు - ఆర్ఐ, 5వ బెటాలియన్, నర్సింహయ్య - ఆర్ఎస్సై, 5వ బెటాలియన్, జి. జనార్థన్‌రెడ్డి - అసిస్టెంట్ ఆర్ఎస్సై, 5వ బెటాలియన్, కె.మనోహర్- అసిస్టెంట్ ఆర్ఎస్సై, 5వ బెటాలియన్, ఎస్.రాకేష్ - హెడ్ కానిస్టేబుల్, జి.ప్రశాంత్- పీసీ, ఎ.శ్రీనివాస్- సూపరింటెండెంట్, ఎన్.రవికాంత్- సీనియర్ అసిస్టెంట్, పి.ఉషశ్రీ- జూనియర్ అసిస్టెంట్, ఎం.సతీష్ - ఎస్సై, ఇంటెలిజెన్స్, జె. శ్రీనివాస్ - పీసీ, ఎం.మధు - పీసీ.

వ్యవసాయ శాఖ: కె.జితేందర్ - ఏవో, జె.ప్రియాంక - ఏఈవో, అయేషాపర్వీన్ - ఏఈవో.

బ్యాంకర్లు : సీహెచ్.సుమన్ - మేనేజర్, జి.నందులాల్ - మేనేజర్, పి.తిరుమల్‌రావు - అసోసియేట్.

బీసీ సంక్షేమ శాఖ: కె.సరిత- హెచ్‌డబ్ల్యూవో, పి.మానస- హెచ్‌డబ్ల్యూవో.
- పౌరసరఫరాలు: ఎం.నితీష్ - డీటీ, ఎమ్డీ.తాహెర్ అలీ- డాటా ఎంట్రీ ఆపరేటర్, ఎమ్డీ.ఇస్మాయిల్ - అకౌంటెంట్, ఇ.రాజు - డాటా ఎంట్రీ ఆపరేటర్.

సహకార శాఖ: ఎం.చంద్రశేఖర్- సీనియర్ ఇన్‌స్పెక్టర్, ఆర్‌వీవీ.సత్యనారాయణ- సీఈవో, ఎన్.ప్రవీణ్‌కుమార్- స్టాఫ్ అసిస్టెంట్.

విద్యా శాఖ: పి.శ్రీను- డిగ్రీ కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ, వి.నవీన్- ఏవో, సీహెచ్.భాస్కర్- సీనియర్ అసిస్టెంట్, ఎం.పీ.భగవద్గీత- ప్రిన్సిపాల్, ఎం.సంధ్య - జేఎల్, పి.సురేష్- జూనియర్ అసిస్టెంట్, జె.నీలంబాబు- ఎంఐఎస్ కోఆర్డినేటర్, పి.యశోద- ఎంఐఎస్ కోఆర్డినేటర్, కె.స్వప్న- కంప్యూటర్ ఆపరేటర్.

అగ్నిమాపక శాఖ: కె.కుమారస్వామి- స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పి.మహేశ్వర్- లీడింగ్ ఫైర్‌మన్, జె.సురేందర్- ఫైర్‌మన్.

మత్స్య శాఖ: పి.రమేష్- ఫీల్డ్ ఆఫీసర్, మౌనిక- అసిస్టెంట్, కృష్ణ- ఫిషర్‌మన్.

అటవీ శాఖ: డోలి శంకర్- ఎఫ్ఆర్‌వో, కె.జితేందర్- వాచర్, డి.సీతారాం- ఎఫ్‌బీవో.

పరిశ్రమల శాఖ: ఎం.రామేందర్- జూనియర్ అసిస్టెంట్.

నీటిపారుదల శాఖ: పి.రవీందర్‌రెడ్డి- డిప్యూటీ ఈఈ, ఎం.కృష్ణ- డిప్యూటీ ఈఈ బి.కార్తీక్- ఏఈ, కె.మహేందర్- ఏఈ, ఎం.చైతన్య- సూపరింటెండెంట్, పి.మహేందర్ - సీనియర్ అసిస్టెంట్.

లీగల్ మెట్రాలజీ: ఇ.శ్రీలత - ఇన్‌స్పెక్టర్.
- మార్కెటింగ్ శాఖ: డి.రాజు- సూపర్‌వైజర్

వైద్య ఆరోగ్య శాఖ: డి.ప్రవీణ్‌రెడ్డి- సీఎస్ఎస్, అనిల్- సీఏఎస్, కె.రాధకుమారి - హెడ్‌నర్సు, బి.పవన్‌కుమార్- ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్, డి.భవ్యశ్రీ- మెడికల్ ఆఫీసర్, ప్రణీత్ - ఎంఎల్‌హెచ్‌పీ, స్వప్న- మెడికల్ ఆఫీసర్, రమణకుమారి- ఎంపీహెచ్ఎస్, పి.గణేష్- సీనియర్ అసిస్టెంట్, తిరుపతిరెడ్డి- బీపీఎం, సంధ్య- ఫార్మసిస్టు, మంజుల- ఎంపీహెచ్‌ఏ, చిన్నవెంకటేశ్-ఎంపీహెచ్‌ఏ, సతీష్- డీఈవో, ప్రతాప్- ఆఫీస్ సబార్డినేట్, రామక్క- ఆశా వర్కర్, ఎస్. అనూష - 108 డాక్టర్, కె.విఘ్నేష్- పైలెట్, బి.యుగంధర్ - ఈఎంటీ.

మైనింగ్ శాఖ : ఎం.సురేష్ - కంప్యూటర్ ఆపరేటర్.

మైనారిటీ వెల్ఫేర్: ఎస్.వందన - ప్రిన్సిపాల్, ఎం.రేణుక - కంప్యూటర్ ఆపరేటర్,

మిషన్ భగీరథ: ఎం.నర్సింహచారి- ఏఈఈ, ఎ.రాజేశ్వర్‌రావు- ల్యాబ్ కెమిస్ట్ సీహెచ్.రవీందర్- ఆఫీస్ సబార్డినేట్.

ఎన్ఎస్ఎస్ (కేయూ): డాక్టర్ కె.రాధిక- ప్రోగ్రాం ఆఫీసర్.

ఎన్పీడీసీఎల్: ఎస్.జ్ఞానేశ్వర్- సబ్ ఇంజనీర్, డి. శ్రీనివాస్- సబ్ ఇంజనీర్, ఎమ్డీ.అర్షద్ అహ్మద్- అసిస్టెంట్ ఇంజనీర్.

పంచాయతీ శాఖ: బి.శ్రీకాంత్- ఎంపీవో, ఎం.అనిల్- పంచాయతీ సెక్రటరీ, పి.భిక్షపతి - ఎంపీడబ్ల్యూ.

పీఆర్ ఇంజనీరింగ్ శాఖ: ఎస్.పూర్ణచందర్- అసిస్టెంట్ ఇంజనీర్, జి.ప్రభాకర్- సీనియర్ అసిస్టెంట్, ఎం.సదయ్య- అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్.

పే అండ్ అకౌంట్స్: ఎ.కుమారస్వామి- సూపరింటెండెంట్, ఎ.సునీల్‌కుమార్- సీనియర్ అసిస్టెంట్, డి.రవళి- సీనియర్ అసిస్టెంట్.

ప్లానింగ్ శాఖ: లక్ష్మీనారాయణ- డిప్యూటీ ఎస్‌వో, జి.శ్రీనివాస్- ఎంపీఎస్‌వో, జి.అశోక్ - డాటా ఎంట్రీ ఆపరేటర్.

ఎక్సైజ్ శాఖ: మనోజ్‌కుమార్- జూనియర్ అసిస్టెంట్, వెంకటేశ్వర్లు- కానిస్టేబుల్ తిరుపతి- కానిస్టేబుల్

రోడ్లు, భవనాల శాఖ: ఎ.నాగశ్రీ- ఏఈఈ వి.రఘువీర్- డిప్యూటీ ఈఈ, ఎస్.వెంకటరమణ- ఈఈ పీఏ.

గ్రామీణాభివృద్ధి శాఖ: ఎ.సమ్మయ్య- ఫీల్డ్ అసిస్టెంట్, బి.సతీష్- టెక్నికల్ అసిస్టెంట్, ఎం.భవాని- ఏపీవో, కె.సతీష్‌కుమార్- ఏపీఎం, జి.మల్లీశ్వరి- సీసీ, జి.రవి- అడ్మిన్ అసిస్టెంట్,

ఎస్సీ డెవలప్‌మెంట్: మాలోతు రమణ- హెచ్‌డబ్ల్యూవో, జి.ప్రశాంత్- హెచ్‌డబ్ల్యూవో జి.గోపాలచారి- కామటి.

ఎస్సీ కార్పొరేషన్: ఎ.వినాయక్- జూనియర్ అసిస్టెంట్, ఆర్.సృజన్- డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్, కె.రాజు- ఆఫీస్ సబార్డినేట్

స్టేట్ ఆడిట్ డిపార్టుమెంట్: ఎ.రవికాంత్ - జూనియర్ అసిస్టెంట్..

రవాణా శాఖ: కె.మాధవ్‌కశ్యప్- జూనియర్ అసిస్టెంట్.

ట్రెజరీ: జి.రాజేంద్రప్రసాద్- ఎస్టీవో, ఎం.ప్రకాష్‌రెడ్డి- ఎస్టీవో, కె.వరుణ్ - సీనియర్ అకౌంటెంట్.

ట్రైబల్ వెల్ఫేర్ శాఖ: దేశిరాం- ఏటీడీవో, రాజ్‌కుమార్- స్టాటస్టికల్ ఆఫీసర్, ప్రసాద్- ఏవో, ఆర్.సంతోష్- అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, సీహెచ్.పునీత్- సీనియర్ అసిస్టెంట్, కె.శ్రీకాంత్- జూనియర్ అసిస్టెంట్, వెంకటరమణ- టైపిస్టు, అల్తాఫ్- సీసీ, లక్ష్మణ్ - టెక్నికల్ అసిస్టెంట్, సురేష్ - కంప్యూటర్ ఆపరేటర్, రాజాసింగ్ - ఎల్‌టీఆర్ సెక్షన్ అసిస్టెంట్, లక్ష్మి- ఆఫీస్ సబార్డినేట్, నర్సింహరాములు- డ్రైవర్.

పశుసంవర్ధక శాఖ: వి.రాజశేఖర్- అసిస్టెంట్ సర్జన్, ఎం.సుదర్శన్- లైవ్‌స్టాక్ అసిస్టెంట్, వి.కవిత- ఆఫీస్ సూపరింటెండెంట్

మహిళా శిశు అభివృద్ధి: కమల- సూపర్‌వైజర్, తరంగిణి- అంగన్‌వాడీ టీచర్, లావణ్య- సెంటర్ అడ్మినిస్ట్రేటర్, గణేష్- ఎఫ్ఆర్‌వో, రాజు- ఓఆర్‌డబ్ల్యూ.

యువజన, క్రీడల శాఖ : లావణ్యకుమారి - జూనియర్ అసిస్టెంట్.

జిల్లా ప్రజాపరిషత్ : సుమనవాణి- ఎంపీడీవో, సాయిదుర్గలక్ష్మి- సూపరింటెండెంట్, సౌమ్యరెడ్డి- జూనియర్ అసిస్టెంట్.